
# కవర్ పేజీ కబుర్లు - 2

- కాంతి పాతూరి



శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
www.koumudi.net
ప్రచురణ సంఖ్య: ౧౪౦


కౌముదికి కవర్‌పేజీలు ప్రత్యేక ఆకర్షణ అని అందరికీ తెలిసిందే.
ఐతే కవర్ పేజ్ డిజైనింగ్ ఎలా చేస్తారు, కవితముందా,
డిజైన్ ముందా - ఇలాంటి ప్రశ్నలు తరచూ అడుగుతుంటారు.
వీటికి సమాధానమూ, కొన్ని కవర్‌పేజీల వెనకాల జరిగిన కృషీ
మీతో పంచుకునే ప్రయత్నమే ఈ కవర్‌పేజీ కబుర్లు.
ఇలాంటి కవర్‌పేజ్ కబుర్లు ప్రతిదానివెనుకా బోలెడన్ని.



తెల్లని వెలుగొచ్చి- ముఖం మీద- గోరు వెచ్చని నీళ్ళు జల్లడంతో చటుక్కున మెలకువొచ్చేసింది హారికకి.

రాత్రి బయట వెన్నెల కురుస్తూంటే కిటికీ కర్టెన్స్ పక్కకి జరిపింది. అలా చంద్రుణ్ణి చూస్తూ చూస్తూనే నిద్రలోకి జారిపోయింది. తిరిగి లేచేసరికి కిటికీలోకి సూర్యుడొచ్చి కూర్చున్నాడు. కళ్లమీద చేతులుంచుకుని, మళ్ళీ నిద్రపోయే ప్రయత్నం చేస్తోంది. ఎందుకంటే, ఆ రోజు ఆఫీసు హడావుడి లేదు. కానీ అంతకంటే పెద్ద తలనొప్పి పనొకటి వుంది. పెళ్ళి చూపుల పని. మీటింగ్స్ వుండవు. ఎం.ఓ.ఎం పోజులుండవు. ట్రాఫిక్ రద్దీలలో డ్రైవింగ్‌తో కుస్తీలుండవు. రాంగ్ డైరెక్షన్ లోంచి వచ్చే వాళ్ళతో వాదులాటలూ వుండవు. అంతా హాయే. కానేం సుఖం? అమ్మ పంపే పెళ్ళి చూపుల లిస్ట్ వుంటుంది కదా! ఉసూరుమంది ప్రాణం.

హారిక బెంగళూరులో వుద్యోగం చేస్తోంది. తల్లి గుడివాడ నుంచి ప్రతి శుక్ర వారం పెళ్ళి కొడుకుల లిస్ట్ చదువుతుంది. శని, ఆదివారాలు ఇక పెళ్ళిచూపుల పనే. వాళ్ళు రావడమో, లేదా తనే పెళ్ళి కలవడమో జరుగుతుంది. చివరకు ఫలితం శూన్యం. తనకెవరూ నచ్చరు. ఏ వరుడి కోర్కెలు విన్నా ఏముంది ఘన చరిత్ర అన్నట్టుంది పెళ్ళి చూపుల తతంగం. అందరూ డబ్బు మనుషులే. తన జీతం ఆకర్షణీయమైనదే కానీ, విషాదమేమిటంటే- తన కంటేనూ, తన కాబోయే మొగుణ్ణి అదే ఎక్కువగా ఆకట్టుకోవడం తను సహించలేకపోతోంది. భర్త ప్రేమించాల్సింది భార్యనే కానీ, ఆమె తెచ్చే ధనాన్ని కాదన్నది ఆమె వాదన. అది చెబితే అమ్మ కోప్పడుతుంది. ఐనా సరే. అమ్మకివాళే ఖచ్చితంగా చెప్పేయాలి. పెళ్ళి సంబంధాలకి తనిక 'హారతి' పాడేస్తున్నానని! కాకుంటే, ఈ విషయాన్ని ఆవిడ బాధపడకుండా ఎలా చెప్పాలా అని ఆలోచిస్తోంది... అంతే.

ఇంతలో డోర్ బెల్ మోగింది.


'ఎవరైవుంటారబ్బా ఇంత పొద్దున్నే?' అనుకుంటూ లేచి, నైటీ మీద ఓవర్‌కోట్


అప్పుడెప్పుడో ఒకసారి నా ఫ్రెండ్ 'పద్మజ' బాలిగారి బొమ్మలు నేను కలెక్ట్ చేస్తానని తెలిసి స్వప్న పత్రికలో వుంటే పంపిస్తే చూడగానే ఈ అమ్మాయి కళ్ళల్లో అందమైన భావం కనపడుతోంది నాకు. ఎలా డిజైన్ చేద్దామా అని ఆలోచిస్తుండేదాన్ని.


సకుటుంబ సపరివార మాసపత్రిక స్వప్న - అక్టోబర్ 2012 27




డిజైనింగ్ తరువాత చేద్దామని బొమ్మని మాత్రం జాగ్రత్తగా బయటకి తీసుకొచ్చి ఇలా కూర్చోపెట్టి ప్రతి నెలా బొమ్మ వంక చూస్తూ ఆలోచిస్తుండేదాన్ని. ఈలోపు మరలా కాలెండర్ మారే టైం వచ్చింది . డిసెంబర్‌లో ఇండియాలో వున్నా. ఎడిటర్ గారికి డిజైన్ చేసి పంపాలి. అర్ధరాతి నిద్రపట్టక ఆలోచనలతో సతమతమవుతుంటే ఠక్కున ఈ అమ్మాయి గుర్తుకొచ్చి 'తను' దేనికోసమో ఎదురు చూస్తున్నట్లున్నది కదా కొత్త సంవత్సరానికి సరిపడా డిజైన్ చేస్తే ఎలా వుంటుంది అని ఆలోచించి గూగుల్‌లో బాక్‌గ్రౌండ్ కోసం వెతికా. అప్పుడు దొరికింది డిజైనింగ్‌కి మంచి వాల్ పేపర్.


ఇక్కడ పెన్, బుక్, ఫ్లవర్స్ ఉన్నాయి. డైరి లా అనిపించి
ఇది కొత్త సంవత్సరానికి సింబాలిక్‌గా డిజైన్ చేస్తే
ఎలా వుంటుంది అని డిజైనింగ్ మొదలు పెట్టా.


జనవరి 2013
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అమ్మాయిని, బాక్ గ్రౌండ్‌ని కవర్ పేజ్ మీదకి
చేర్చి అప్పటికప్పుడు ఎడిటర్ గారి కవిత కోసం
పంపించి నిద్రపోయాను.


జనవరి 2013
ఆశ్చర్యం.... నేను నిద్రలేచేసరికి ఎడిటర్ గారి దగ్గరనుండి
కవిత రాసిన మెయిల్ చూడగానే డిజైనింగ్‌కి సరిపడేలా ఎంత
అద్భుతమైన కవిత వచ్చింది అని ఇలా డిజైన్ చేసి
పంపించా. చాలా మందికి అత్యంత ఇష్టమైన
కవర్ పేజ్ ఇది.
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
కనుల ముందు కదిలే ఈ క్షణం
రేపటికి గతమౌతుంది,
ఓ నాటికి జ్ఞాపకమౌతుంది!
వెనుతిరిగి చూసిన ప్రతిసారీ,
స్మృతిసౌరభాలు గుబాళించాలంటే –
ఈ క్షణం హృదయాన్ని కాంతిమయం చెయ్యాలి,
వెలుగుపూల దారుల్లో ఆలోచనలు సాగాలి!!
- కిరణ్‌ప్రభ



చంద్రగారి బొమ్మని చూడగానే ఇది తప్పనిసరిగా
డిజైన్ చెయ్యాలి అని వరుసలో పెట్టుకున్నా.
డిజైనింగ్ కి ఆలోచనలు రావటం లేదు. ఇలా కాదు పోని
కిరణ్‌ప్రభగారి పాత కవితలకేమన్నా డిజైన్ చేస్తే?
ముందు బొమ్మని క్లీన్ చేద్దాం.





ఇలా క్లీన్ చేసి బొట్టు, ముక్కుపుడక పెట్టి చూడగానే అందమైన ఆమె కురులు కనపడ్డాయి. అప్పుడు గుర్తుకొచ్చింది కిరణ్‌ప్రభగారి కవిత.... తప్పకుండా సరిపోతుంది అనిపించి. కవితకోసం వెళ్ళేముందు బ్యాక్‌గ్రౌండ్ కోసం గూగుల్‌కి వెళ్ళాలి కదా!






శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏప్రిల్ 2017
124వ సంచిక
బ్యాక్‌గ్రౌండ్‌ని, అందాల బొమ్మని
కవర్ పేజ్ మీదకు చేర్చి డైమండ్
వెలుగు అమ్మాయి తలమీద పడేట్లు
డిజైన్ చేసాను.
కవిత చేరుద్దాం ఇంక ....


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏప్రిల్ 2017
124వ సంచిక
డిజైనింగ్ కి సరిపడ్డ కవిత పెట్టాక
ఇక్కడ అబ్బాయి చెప్పినట్టు ఉండేలా
అబ్బాయిని కూడా పెడితే ఎలా ఉంటుంది?
నీలికురుల తెరలతో
నువ్వు చెక్కిళ్ళ అద్దాలను కప్పేస్తే,
చెదిరిన నా ప్రతిబింబం
వెదుకుతోంది నీ ఎద పొదరింటి కోసం..!
- కిరణ్‌ప్రభ



శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏప్రిల్ 2017
124వ సంచిక
ఆ ఆలోచనతో వెతగ్గా
కరుణాకర్‌గారు ఎప్పుడో కిరణ్‌ప్రభగారి
కవితలకి వేసిన బొమ్మ దొరికింది.
ఇప్పటికి కవితకి, డిజైనింగ్‌కి
సరిగ్గా సరిపోయింది.
నీలికురుల తెరలతో
నువ్వు చెక్కిళ్ళ అద్దాలను కప్పేస్తే,
చెదిరిన నా ప్రతిబింబం
వెదుకుతోంది నీ ఎద పొదరింటి కోసం..!
- కిరణ్‌ప్రభ


కౌముది రిలీజ్ అయిపోయింది... కొత్త నెలకి డిజైనింగ్
మొదలుపెట్టాలి. దాచుకున్న బాలిగారి పాత స్కెచెస్
వెతకటం మొదలు పెట్టాను. ఇక్కడ ఆగిపోయింది
నా చూపు. ఎలా డిజైన్ చేద్దామన్నది తరువాత
ఆలోచిద్దాం. ముందు ఇక్కడినుండి తీసుకువెళదాం


కవర్ ఒక్కటే ఉండే కన్నా ఇంకొకమ్మాయిని
చేరిస్తే అని మళ్ళీ వేట మొదలు పెట్టా.
ఇదిగో.... దేనినైనా ఎదురుకోగలనన్న
ధైర్యమున్న అమ్మాయి దొరికేసింది.


బ్యాక్ గ్రౌండ్ కావాలిగా మరి...
ఉందిగా మన గూగుల్ ఫ్రెండ్..
అడగ్గానే ఇది చూపించింది



శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏప్రిల్ 2016
112వ
సంచిక
కవర్ పేజ్ మీదకి బాక్‌గ్రౌండ్‌ని,
అమ్మాయిలని చేర్చి ఇలా డిజైన్ చేసి
కవిత రాయమని ఎడిటర్ గారికి ఇచ్చాను..
చూద్దాం. ఈ కవిత రాయటం మాత్రం ఛాలెంజ్
ఆయనకి.


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏప్రిల్ 2016
112వ
సంచిక
వావ్.... ఊహించని విధంగా అరగంటలో కవిత రాసేసారు.
నేను ఛాలెంజ్ అనుకున్న ప్రతిసారి ఆయన అరగంటలో
కవిత ఇస్తారు. కవితలో తోడునీడై అని వుంది కదా
నీడ ఏమన్నా పెట్టగలవా అని అడిగారు. తప్పకుండా అని...
ఆహ్వానం కోసం ఎదురుచూసే అతిథుల్లా,
భద్రపరచిన జ్ఞాపకాలు..!
తోడునీడై నడిచే నేస్తాల్లా,
సదా వెన్నంటి ఉండే ఆలోచనలు..!!
ఆనందాన్ని తీసుకొచ్చే అతిథులు,
సన్మార్గంలో నడిపించే నేస్తాలు -
ఓ జీవితకాలం సంపాదించుకునే
సిరులూ, సంపదలూ..!!!
- కిరణ్‌ప్రభ


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
ఏప్రిల్ 2016
112వ
సంచిక
ఇదో ఇలా నీడని క్రియేట్ చేసి కవర్ పేజ్‌ని పూర్తిచేసా.
ఆహ్వానం కోసం ఎదురుచూసే అతిథుల్లా,
భద్రపరచిన జ్ఞాపకాలు..!
తోడునీడై నడిచే నేస్తాల్లా,
సదా వెన్నంటి ఉండే ఆలోచనలు..!!
ఆనందాన్ని తీసుకొచ్చే అతిథులు,
సన్మార్గంలో నడిపించే నేస్తాలు -
ఓ జీవితకాలం సంపాదించుకునే
సిరులూ, సంపదలూ..!!!
- కిరణ్‌ప్రభ

శిఖరాల అంచుల్ని మెరిపించే వెన్నెల దీపమే
లోయల లోతుల్నీ వెలిగిస్తుంది!
మైదానాల పచ్చికని ముంచెత్తే వెన్నెల వర్షమే
ఎడారి దారుల్నీ తడిపేస్తుంది!
నది నడకలతో గొంతు కలిపే వెన్నెల గీతమే
బీడు భూముల్ని ఓదారుస్తుంది!
ప్రేమ కథలకు ప్రాణం పోసే వెన్నెల కావ్యమే
విరహ గీతాలకూ వేదికౌతుంది!
వెన్నెల మార్గం జీవనపాఠంగా
సమభావం సిద్ధాంతమైతే
స్థితప్రజ్ఞత వేదాంతమైతే
ప్రతి మనసూ వెన్నెల కోన!
ప్రతి రోజూ పున్నమి వాన!

నాకు నచ్చి దాచుకున్న
కిరణ్‌ప్రభగారి కవితల్ని చూస్తుంటే
ఈ కవిత కనపడింది. దీనిని
వెన్నెలకి సరిపడేలా డిజైన్ చేస్తే.....
అయితే బాలిగారి బొమ్మల్ని వెదకాలి.





రంగులద్దుకుని అందంగా
ముస్తాబయిన అమ్మాయి.







నవంబర్ 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
వెన్నెలని, గడ్డిపూలని కవర్‌పేజ్ మీదకి చేర్చి
కవర్ పేజ్ ని సిద్ధం చేసాను.
ఇంక అమ్మాయిని కుడా చేర్చేద్దాం


నవంబర్ 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అమ్మాయి వెన్నెల్లో కవిత చదువుకుందామని వచ్చింది.
కానీ వెన్నెల వెలుతురు చాలినంతగా లేదుకదా
ఓ దీపాస్థంబాన్ని వెనకగా పెట్టి చెయ్యి
అన్చుకోటానికి ఓ చెక్కబల్ల తెచ్చి వెయ్యటంతో
కవర్ పేజ్ డిజైన్ పూర్తయింది. ఇక కవితని పెట్టటమే...


నవంబర్ 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
శిఖరాల అంచుల్ని మెరిపించే వెన్నెల దీపమే
లోయల లోతుల్నీ వెలిగిస్తుంది!
మైదానాల పచ్చికని ముంచెత్తే వెన్నెల వర్షమే
ఎడారి దారుల్నీ తడిపేస్తుంది!
నది నడకలతో గొంతు కలిపే వెన్నెల గీతమే
బీడు భూముల్ని ఓదారుస్తుంది!
ప్రేమ కథలకు ప్రాణం పోసే వెన్నెల కావ్యమే
విరహ గీతాలకూ వేదికౌతుంది!
వెన్నెల మార్గం జీవనపాఠంగా
సమభావం సిద్ధాంతమైతే
స్థితప్రజ్ఞత వేదాంతమైతే
ప్రతి మనసూ వెన్నెల కోన!
ప్రతి రోజూ పున్నమి వాన!
- కిరణ్‌ప్రభ
ఇప్పుడు కవితకి సరిపడా కవర్‌పేజ్‌రెడీ అయింది.
ఎడిటర్ గారు చూసి వెన్నెలంతా ఇక్కడే ఉన్నట్లు
డిజైన్ చేసారు అంటే బోలెడంత సంతోషం.


బాలిగారి బొమ్మల్లో ఇంకో అందమైన
స్కెచ్ దొరికింది. ఇది డిజైన్ చేద్దాం.
సరిపడే బ్యాక్‌గ్రౌండ్ వెదుకుదాం.



డైరెక్టర్ వంశీగారు కిరణ్‌ప్రభగారికి పంపించిన ఫోటోలు వెతికితే
ఇదో ఇది కరెక్ట్‌గా సరిపోతుందనిపించింది.


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జూలై 2016
115వ సంచిక
బ్యాక్‌గ్రౌండ్‌ని, అమ్మాయిని
కవర్ పేజ్ మీదకి చేర్చి
ఎడిటర్ గారి కవితకోసం
ఎదురుచూస్తూ...



శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
జ్ఞాపకాల గురించి ఎన్ని కవితలు రాసినా
రాసిన ప్రతి కవిత ఓ ఆణిముత్యం.
మరో ఆణిముత్యంలాంటి కవిత ముందుకు
వచ్చేసింది.
జ్ఞాపకాల గువ్వలు అన్నారుగా గువ్వల్ని కూడా పెడితే
ఇంకొంత అందం వస్తుందేమో... గువ్వలొచ్చి
గుమ్మంలోపల వాలాయి. గుమ్మంలోపల అమ్మాయి మనసు
ఆనందంతో, ఊహలతో ఎగురుతోందని తెలియాలంటే ఇంకా ఏదో కావాలి.
జూలై 2016
115వ సంచిక
కొలువుతీరిన జ్ఞాపకాల గువ్వలు
ఎగిరిపోకుండా చూడాలని,
గుండెగది గుమ్మంలోనే నా కాపలా!
రేపటి నీ అడుగుల సవ్వడి
దూరాన్నుంచే వినాలని,
విభజనరేఖ మీదే నేను ఎల్లవేళలా!!
- కిరణ్‌ప్రభ


శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
అదిగో దూరంగా బండిమీద తన మనసులో తుళ్ళిపడే
ఆలోచనలని లోలోపలే దాచుకుంటూ గుండె గదికి
కాపలా కాస్తూ... ఇప్పుడు అందమైన కవర్‌పేజ్ రెడీ
అయింది.
జూలై 2016
115వ సంచిక
కొలువుతీరిన జ్ఞాపకాల గువ్వలు
ఎగిరిపోకుండా చూడాలని,
గుండెగది గుమ్మంలోనే నా కాపలా!
రేపటి నీ అడుగుల సవ్వడి
దూరాన్నుంచే వినాలని,
ఎద వాకిటనే నా నిరీక్షణ!!
- కిరణ్‌ప్రభ



ఎక్కువగా కౌముది మీద ఆడవాళ్ళ బొమ్మలే ఉంటున్నాయి అంటున్నారు కదా! ఈసారి ఇతన్ని డిజైన్ చేద్దాం.


ఏదో ఆలోచనలతో ఉన్నాడితను.
మరి ఏ డిజైన్ చెయ్యాలి?
ఉహూ.... అస్సలు తట్టటం లేదు.
కిరణ్‌ప్రభగారిని ఏకాంతం మీద కవిత రాయమంటే?
ఉహూ... ఇదీ బాలేదు.
ముందు బ్యాక్‌గ్రౌండ్ తెద్దాం


అస్పష్టమైన గీతలతో ఉన్న ఈ బ్యాక్‌గ్రౌండ్ సెట్ అవుతుందేమో చూద్దామా!


సెప్టెంబర్ 2013
శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
బ్యాక్‌గ్రౌండ్‌ని, అబ్బాయిని కవర్‌పేజ్ మీదకు చేర్చేశాం.
మరి ఇలా ఇచ్చేద్దామ కవితకోసం ఎడిటర్ గారికి.
ఏదో మిస్సైన ఫీలింగ్ కనపడుతోంది. అలా ఆలోచిస్తుంటే తళుక్కున
మెరిసి కళ్ళముందు ఓ కవిత కనపడింది. ఇంక మరే ఆలోచనా లేదు.
ఇదయితేనే సరిగ్గా సరిపోతుంది. కవితను పట్టుకొచ్చేద్దాం...



సెప్టెంబర్ 2013
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
పగలంతా నాతో నడిచీ
నిద్దర్లోనూ పక్కనే నిలిచీ
నడిరాతిరెప్పుడో మాయమైపోయింది..!
చేదునిజాల్ని భరించీ
తీపికలలెన్నో అందించీ
ఒక్కరోజుకే పాతబడిపోయింది..!
తన నొంటరిగా వదిలేసీ
ప్రపంచమంతా ముందుకి పరుగిడుతుంటే,
వెనుకడుగే తన విధిరాతని తెలిసీ,
జాలి చూపుల్తో దీనంగా తను చూస్తుంటుంది..!
ఎంతోమందికి, తను
కాలం సెలయేట్లో కొట్టుకుపోయే గులకరాయి
నాకైతే మాత్రం, తను
మనసు పొరల్ని అంటుకున్న సూదంటురాయి..!
ఆలోచనల్లోకి తప్ప కనుల ముందుకి రాలేని తను,
చరిత్రపుటలు తప్ప నేటి వెలుగులు చూడలేని తను,
స్మృతిసీమల్ని తప్ప వర్తమానాన్ని స్పృశించలేని తను.
ఆ 'నిన్న' -
నా జ్ఞాపకాల పొత్తిళ్ళలో పసిపాప,
అలసిపోయే ఒత్తిళ్ళలో వెన్నెలరేఖ.!!
-కిరణ్‌ప్రభ
'నిన్నని' జ్ఞాపకాల పొత్తిళ్ళలో
పసిపాపలా పోల్చిన ఈ కవిత
అత్యద్భుతం.
ఇక్కడ కవిత చేర్చగానే సరిగ్గా
అతను కూడా 'నిన్నటి'
గురించి ఆలోచనల్లో ఉన్నట్లుంది.
సర్‌ప్రైజ్‌గా ఎడిటర్‌గారికి
చూపిస్తే కవితకు తగ్గట్టున్న
డిజైనింగ్ చూసి
ఆశ్చర్యపోవడం ఆయన
వంతయింది.
చాలామంది పాఠకులకి
మరీ మరీ నచ్చిన కవిత,
కవర్ పేజ్ ఇది.


ప్రతి నెలా పెను సవాలే..
ఉన్నవి అన్నీ అమ్మాయిల స్కెచేస్తే..
మరి ప్రతిసారీ అందులోనే కొత్తదనం
ఎలా చూపాలి?
ఆలోచిస్తూ బొమ్మలు తిరగేస్తుంటే
వీళ్ళిద్దరూ కనిపించారు.
స్నేహం కాన్సెప్ట్ మీద కవిత వచ్చేట్టు
డిజైన్ చేద్దాం.


ఈ స్నేహితులిద్దరిలో వెరైటీగా ఉంటుందని
ఒకరికి రంగులద్ది ఇంకొళ్ళని బ్లాక్ అండ్ వైట్‌లో ఉంచాలని
ఆలోచనొచ్చి ఇద్దరిని ప్రక్కకి తీసుకొచ్చాను.





ప్రతిసారి లానే ఈసారి కూడా బ్యాక్‌గ్రౌండ్ కావాలిగా.
వీణతో ఉంది కదా అమ్మాయి. మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్
తీసుకుందామంటే మంచి వాల్ పేపర్ కనిపించలేదు.
ఇంక సొంతంగా డిజైన్ చెయ్యాలి.




మ్యూజిక్ సింబల్స్ కోసం గూగుల్లో వెతికితే ఈ చిన్న ముక్క,
చిన్న సింబల్స్ దొరికాయి.
సరే దానినే రెండుగా కలుపుదాం...



సెప్టెంబర్ 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
బ్యాక్ గ్రౌండ్ డిజైన్ రెడీ...


సెప్టెంబర్ 2014
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
స్నేహితులిద్దరూ కూడా వచ్చేశారు.
ఎడిటర్ గారు చూసి చాలా బావుంది ' నాకు పరిక్ష పెడుతున్నావు'
అంటే కొంచెం భయం వేసింది.
రోజులు గడుస్తున్నాయి....
ఆఫీసులో బిజీ ఎడిటర్ గారికి.
ప్రతిరోజూ కవిత రాసారేమోనని ఎదురుచూపులు.
నాతో పాటు 'ఈ స్నేహితులుకూడా'
ఓ రోజు అర్ధరాత్రి నిద్రలేపి కవిత వచ్చేసింది
రాసుకో అంటే.....
ఏమి చెపుతారో అని వేళ్ళు కీ బోర్డు మీద సవ్వడి చేస్తూ
ఎదురుచూసాయి.




ఈసారి చిన్నపిల్లలని తీసుకుని కవర్ పేజ్ డిజైన్ చేసి
బాల్యం గురించి కవిత రాయమంటే కొత్తగా ఉంటుందన్న
ఆలోచనతో బాలిగారి బొమ్మల్లో పిల్లల బొమ్మలు
వెదుకుతుంటే ఇక్కడ ఆగిపోయింది చూపు.
ఎలా డిజైన్ చెయ్యాలి? ఎలా చేస్తే బావుంటుంది?
ఆలోచనలు సాగిపోతున్నాయి......
ముందైతే బ్యాక్‌గ్రౌండ్ వెదుకుదాం.


మధుర ఎప్పుడో తన ఫ్రెండ్ పంపిన ఫోటో కవర్ పేజ్ కేమన్నా
ఉపయోగపడుతుందేమో అని పంపితే ఫొటోలన్నీ దాచుకునే ఫోల్డర్ లో
పెట్టాను. దానితో ఏమన్నా డిజైన్ చేద్దామని తీసుకొచ్చాను.
ఇది ఉంది కానీ ఇప్పుడు పిల్లలని ఇక్కడికి తీసుకొస్తే
ఏం చేస్తారు? నీటి ఒడ్డు భయం కదా! చూద్దాం ముందయితే
కవర్ పేజ్ తయారుచేసుకుందాం.


నవంబర్ 2013
శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
పిల్లల్ని, బ్యాక్‌గ్రౌండ్ ని కవర్ పేజ్ మీదకి చేర్చి ఆలోచిస్తుంటే,
నీళ్ళని పిల్లలని కలిపి చూడగానే అవునూ..
వీళ్ళు కాగితపు పడవలు వదులుతున్నట్లు డిజైన్ చేస్తే?
అనుకున్నదే తడవుగా గూగుల్ ఫ్రెండ్‌ని అడిగితే
రంగురంగుల కాగితం పడవలనిచ్చింది.
హమ్మయ్య డిజైనింగ్ పూర్తయ్యింది.
కవిత రాయమని ఇచ్చేద్దాం.


నవంబర్ 2013
అయిదే అయిదు నిమిషాల్లో
అద్భుతమైన కవిత రాసి అందించారు.
మరి కవితలో తూనీగలున్నాయి.
ఇక్కడ అవిలేవుగా...
మనం పెట్టేద్దాం.
శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
కాగితం పడవలు మునిగిపోతేనేం,
వానచినుకులు తడిపేస్తేనేం,
తూనీగలు ఎగిరిపోతేనేం..
అన్నింటినీ ఆటబొమ్మలనుకుంటే -
పసివయసులో కేరింతల తుళ్ళింతలు!
లేతమనసుల్లో పరవశాల పరవళ్ళు!!
మంచుతెరలు కరిగిపోతేనేం,
గడ్డిపూలు రాలిపోతేనేం,
కీచురాళ్ళు కనబడకుంటేనేం..
అల్పమనిపించే వాటిల్లో అందాలు చూడగలిగితే -
పరిసరాలన్నీ పరిమళభరితాలు!
కదిలే క్షణాలన్నీ సుధామధురాలు!!


నవంబర్ 2013
తూనీగలు వచ్చాక మరింత
అందాన్ని పెంచింది కవర్ పేజ్‌కి
ఈ కవిత చదివాక చాలామందికి
తమ బాల్యం గుర్తువచ్చింది అని చెప్పటం
ఎంతో ఆనందంకలిగింది మాకు.
శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక
కాగితం పడవలు మునిగిపోతేనేం,
వానచినుకులు తడిపేస్తేనేం,
తూనీగలు ఎగిరిపోతేనేం..
అన్నింటినీ ఆటబొమ్మలనుకుంటే -
పసివయసులో కేరింతల తుళ్ళింతలు!
లేతమనసుల్లో పరవశాల పరవళ్ళు!!
మంచుతెరలు కరిగిపోతేనేం,
గడ్డిపూలు రాలిపోతేనేం,
కీచురాళ్ళు కనబడకుంటేనేం..
అల్పమనిపించే వాటిల్లో అందాలు చూడగలిగితే -
పరిసరాలన్నీ పరిమళభరితాలు!
కదిలే క్షణాలన్నీ సుధామధురాలు!!